తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
పేజీలు : 08
శనివారం
21 డిసెంబర్ 2024
Follow :

# నియోజకవర్గ అభివృద్ధి తన జీవిత ధ్యేయం

## పిఏసి చైర్మన్ అరికెపూడి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రతినిధిగా తల ప్రస్థానం ప్రారంభించానని... శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్దే తన జీవిత అధ్యయమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లిలో శుక్రవారం ఏర్పాటుచేసిన ప్రత్యేక మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తనకు నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే ప్రథమ కర్తవ్యం అని, మరే అంశాలపై శ్రద్ధ లేదన్నారు. పైరవీలగూర్చి నేనెప్పుడూ ఏ ముఖ్యమంత్రి దగ్గరకు ఒక్క కాగితం తీసుకుపోలేదని, నాకు ఆ అవసరం కూడా లేదని స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికోసం ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి1606 కోట్ల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందని, తద్వారా శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా తాను, శేరిలింగంపల్లి ప్రజలు సదా రుణపడి ఉంటారని అరికపూడి వివరించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిచేసి రాష్ట్రంలోనే అగ్రగామి నియోజవర్గంగా తీర్చిదిద్దుతానని గాంధీ ఆశాభావం వ్యక్తం చేశారు. 837 కోట్ల రూపాయలతో ఖాజాగూడ జంక్షన్, ఐఐఐటి జంక్షన్, విప్రో జంక్షన్ తదితర మూడు జంక్షన్ లను అన్ని రంగాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని గాంధీ వివరించారు. 39 కోట్ల రూపాయలతో సైబరాబాద్ కార్యాలయం నుంచి గచ్చిబౌలి జంక్షన్ వరకు 215 అడుగుల రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని, 31 కోట్ల రూపాయలతో అంజయ్య నగర్ నుండి రాంకీ టవర్ వరకు 150 అడుగుల వరకు రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధి పనులకు నిధులను కేటాయించడం జరిగిందన్నార 45 కోట్ల రూపాయలతో 65వ జాతీయ రహదారి వెంట అమీన్‌పూర్ వరకు 150/100 అడుగుల రోడ్డు విస్తరణ మరియు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని, 530 కోట్ల రూపాయల తో మియాపూర్ చౌరస్తా నుండి నుండి ఆల్విన్ చౌరస్తా వరకు 6 లేన్ బై డైరెక్షనల్ ఫ్లైఓవర్ మరియు లింగంపల్లి నుండి గచ్చిబౌలి వరకు 3 లేన్ యూని డైరెక్షనల్ అండర్ పాస్ నిర్మాణం పనులకు శంకుస్థాపన గావించడం జరిగిందన్నారు. 124 కోట్ల రూపాయల నిధుల వ్యయంతో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ఆర్ఓబి నిర్మాణం పనులకుసైతం నిధులను కేటాయించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రగతి నగర్ నుండి జేఎన్టీయూ వరకు, ఉషాముళ్లపూడి రోడ్డు విస్తరణ, అభివృద్ధి కోసం మరో 1000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రికి విన్నవించినట్లు పిఏసి చైర్మన్ వివరించారు. గాంధీకి అభివృద్ధి ఎజెండా మినహా ఇప్పటివరకు ఎలాంటి అవినీతి మరకలేదని, గత 11 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ప్రజాజీవనంలో ఉన్నానని, తన దగ్గరకు వచ్చిన ఏ ఒక్కరిని ఏ పార్టీ అని అడగకుండా సేవలందించాలని ఆయన గుర్తు చేశారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు సదా రుణపడి ఉంటానని, ఎలాంటి అవినీతికి పాల్పడకుండా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. తనపై కావాలని బురద చల్లేందుకు ఎవరు ప్రయత్నించినా సహించనని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంతదూరమైన వెళ్తానని స్పష్టం చేశారు. అవినీతి ఆరోపణలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, తనమీద దృష్ప్రచారం చేయడం మానుకోండని చివరిసారిగా హెచ్చరించడం జరుగుతుందన్నారు.

**అరగుంట కబ్జా అని తేల్చినా అది వారికే.. : పిఎసి చైర్మన్ గాంధీ**

తాను కబ్జాలకు పాల్పడినట్లు ఓ వార్తా పత్రికలో వచ్చిన కథనంలో ఎలాంటి నిజం లేదని, తాను కబ్జా చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ ఆరేకపూడి గాంధీ తెలిపారు. తాను గతంలోనే 33 ఏండ్ల చరిత్ర కలిగిన భూమిని ప్రభుత్వ నిబంధనలకు లోబడి కొనుగోలు చేశానని, అయితే 30 ఎకరాల కబ్జా అని రాసిన వారే ఇవాళ 6 ఎకరాల కబ్జా అని మరో వార్తను ప్రచురించడం వారి ద్వంద బుద్ధికి నిదర్శనం అన్నారు. బహుశా అది రేపటికి 4 ఎకరాలుగా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదని అరికపూడి ఎద్దేవా చేశారు. తాను కొనుగోలుచేసిన డాక్యుమెంట్లను, ఇతర కాగితాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియా ముందు ఉంచారు. ఎక్కడైనా తాను నిబంధనలకు విరుద్ధంగా భూమిని పొందినట్లు కానీ, అవినీతికి పాల్పడినట్లు కానీ నిరూపించకపోతే సంబంధిత పత్రికపై, అలాగే అవాస్తవాలు ప్రసారంచేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటానని, క్రిమినల్ కేసులు మరియు పరువునష్టం దావా వేయడానికైనా సిద్ధమేనని పునరుద్ఘాటించారు.

# జిల్లాస్థాయి సీఎం కప్ జట్టు సభ్యులకు క్రీడా దుస్తులు పంపిణీ

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడలు

కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మ నరసింహ్మా




తలకొండపల్లి డిసెంబర్ 20(జనంసాక్షి): గ్రామీణ ప్రాంతాల క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్పు-2024 పోటీలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ నాయకులు తుమ్మ నరసింహ్మా అన్నారు.తలకొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలకు సరూర్ నగర్,లో నిర్వహించే క్రీడా పోటీలకు వెళు తున్న విద్యార్థులకి కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మ నరసింహ్మా తన సొంత నిధులతో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలలో గెలుపొంది మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు.విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సత్యం,పోతుగంటి గణేష్,పెరమండ్ల శ్రీశైలం,పోతుగంటి సురేష్,పురుషోత్తం,ఉపేందర్,ఉపాధ్యాయులు,క్రీడాకారులు,తదిత రులు పాల్గొన్నారు.

# అమిత్ షా దేశ ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి : కెవిపిఎస్




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు కేంద్ర మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బేసరత్తుగా క్షమాపణ చెప్పాల్సిన అవసరం ఉందని కుల వివక్ష పోరాట సంఘం శేరిలింగంపల్లి శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు చందానగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడంతోపాటు అమిత్ షా కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరచడం అంటే దేశాన్ని అవమానించడమేనన్నారు. కేంద్రమంత్రికి అంత అహంకారం పనికిరాదని, తక్షణమే ఆయన దేశ ప్రజలకు క్షమాపణ చెప్పకుంటే కెవిపిఎస్ తరపున అవసరమైతే జాతీయ ఉద్యమానికైనా పిలుపునిస్తామని వారు స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అమిత్ షా గద్దెనెక్కిన తర్వాత అంబేద్కర్ ని అవమానించడం అత్యంత హేయమైన చర్యగా వారు అభివర్ణించారు. బిజెపి ప్రభుత్వం తక్షణమే అమీషాను తన పదవి నుంచి భర్త రఫ్ చేయాలని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ భారత పౌరులకు తక్షణమే క్షమాపణ చెప్పాలని వారి డిమాండ్ చేశారు. భారతదేశ పౌరులకు బాబాసాహెబ్ అంబేద్కర్ దైవసమానుడని, అలాంటి మహనీయున్ని వేలెత్తి చూపే అర్హత భారతీయ జనతా పార్టీకి ఉందా అని వారు ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వము అమిత్ షాను భర్తరఫ్ చేయకపోతే దేశ ప్రజలు నరేంద్ర మోడీని, అమిత్ షాతోపాటు భారతీయ జనతా పార్టీని సైతం దేశ పొలిమేరల నుండి తరిమికొడతారని వారు పునరుద్ఘాటించారు. అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్ల ద్వారానే అమిత్ షాకు కేంద్రంలో హెూంమంత్రి పదవి దక్కిందన్న విషయాన్ని మర్చిపోయారని వారు దుయ్యబట్టారు. ఈ దేశంలో ప్రతి మనిషి ఆత్మ గౌరవంగా బ్రతుకుతున్నాడంటే అది కేవలం అంబేద్కర్ పెట్టిన బిక్షగా వారి పేర్కొన్నారు. మతోన్మాద బిజెపి తన ఆలోచన ధోరణి మార్చుకోకపోతే... ఈ దేశంలో మతకల్లోలాలు సృష్టించాలని ప్రయత్నం చేస్తే... దేశ ప్రజలు కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాస్వామికంగా బొంద పెడతారని వారు జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండలకార్యదర్శి ఎస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు %%. వెంకటేష్, సి.రాజు, కెవిపిఎస్ నాయకులు సత్యం, శ్రీనివాసు, సిపిఎం శేర్లింగంపల్లి కార్యదర్శి శోభన్, కాంగ్రెస్ నాయకులు కవిరాజు, సూర్య, సిఐటియు కార్యదర్శి కృష్ణ, వరుణ్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాస ప్రభాకర్ ఎంపిక



శామీర్‌పేట్ (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా జడ్పీ హెచ్ఎస్ లాల్గాడి మలక్ పేట్ ప్రధానోపా ధ్యాయులు ఎం వి. శ్రీనివాస ప్రభాకర్ ఎంపి కయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రభాకర్ మాట్లాడుతూ తనను రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ రాష్ట్ర సంఘం అధ్యక్షులు రాజ గంగారెడ్డి కి, కార్యదర్శి గిరిధర్ కి, ట్రెజరర్ తుకారాంకి మరియు మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షులు రామ్ రెడ్డి కి మరియు జిల్లా కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్ర శాఖ మరియు జిల్లా శాఖ సహకారంతో ప్రధానోపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు మరియు విద్యారంగ సమస్యలు, పాఠశాల మౌలిక వసతుల కల్పనలో తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర విద్య మహాసభల వాల్ పోస్టర్ విడుదల



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** తుంకుంటలోని శుక్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 28వ తేదీన నల్లగొండ లో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర విద్య మహాసభల పోస్టర్ ను టీఎస్ యుటిఎఫ్ షామీర్ పేట మండల అధ్యక్షులు పి తిరుమలేష్ ,జిల్లా కార్యదర్శిలు దేవుజా నాయక్, సత్యనారాయణతో కలిసి ఆవిష్కరించారు .ఈ కార్యక్రమంలో పాఠ శాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నాగ శారద, ఉపాధ్యాయులు వనజ ,శ్రీనివాసరెడ్డి ,శ్రీదేవి మంజుల, భాగ్య , సత్తిరెడ్డి,పద్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్



**నాచారం (జనంసాక్షి) :** జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. హెచ్. బి.కాలనీ మీర్పేట్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ మీర్పేట్ బండబావి గ్రౌండ్ అభివృద్ధిలో భాగంగా ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ మంజూరు చేయాలని, అలాగే డివిజన్ లో నెలకొని ఉన్న సమస్య ల పై చర్చలు జరిపారు.

## ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ వజ్రోత్సవాలకు తరలిన రైతులు



**బొంరాస్‌పేట, డిసెంబర్ 20 (జనం సాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ వజ్రోత్సవ వేడుకలకు వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బొంరాస్ పేట,దుద్యాల మండలాల రైతులు కొడంగల్ వ్యవసాయ సంచాలకులు రాథోడ్ శంకర్, మండల వ్యవసాయ అధికారి తులసి ఆధ్వర్యంలో రైతులు వాహనాల్లో తరలి వెళ్లారు.

## కర్రే వీరన్న 18వ పడిపూజ కార్యక్రమం





**హైదరాబాద్, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** శ్రీ మణికంఠ సన్నిధానం, గంగపుత్ర సంఘం, సబ్జీ మండిలో శుక్రవారం రోజున ఉదయము 10 గంటలకు కర్రే వీరన్న 18వ పడిపూజ కార్యక్రమం జరిగింది. ఈ పూజకు గంగపుత్ర సంఘం అధ్యక్షులు ఆనందేసి విజయ్ కిషోర్ కార్యవర్గం, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కట్ట లింగం కార్యవర్గం, రాష్ట్ర నలుమూల నాయకులు విచ్చేశారు. పూజా చేసినవారు గురు వినయ్ గురుస్వామి, బాన్స్వాడ నుండి శబరిమలకు పాదయాత్ర చేశారు. వీరి వెంట రెండు వందల యాభై స్వాములు వెళ్లారు. భజన నార్సింగి నర్సింగరావు, పూజా కట్ట స్వామి , చింత శ్రీనివాస్, మురారి రాంబాబు గురుస్వాముల శిష్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.

# గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**శంషాబాద్, డిసెంబర్ 20 (జనంసాక్షి) :**

### సర్వేలో అధికారులకు సహకరించండి : ఎంపీఓ ఉషా కిరణ్

శంషాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా నర్కుడా, రామాంజపూర్ గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సర్వే కొనసాగుతుంది. సర్వేలో భాగంగా శుక్రవారం ఎంపిఓ ఉషా కిరణ్ నర్కుడా రామాంజపూర్ గ్రామాల్లో సర్వేను





పరిశీలించారు. సందర్భంగా ఎంపీఓ ఉషా కిరణ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. సర్వేలో ప్రజలు సహకరించి పూర్తి వివరాలను తెలియజేయాలని కోరారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు పొందే అవకాశం ఉంటుందన్నారు. పూర్తి వివరాలు తెలియజేయడంతో వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో నర్కుడా రామాంజపూర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**హయత్ నగర్, డిసెంబర్ 20 (జనం సాక్షి ) :** ఎల్బీనగర్ చౌరస్తాలో కేవీపీస్, సిఐటియు, వృత్తి సంఘాలు, డివై ఎఫ్ ఐ, ఐద్వా,పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవమాన పరిచిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి, మంత్రి పదవికి రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దహనం, నిరసన కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య మాట్లాడుతూ రాజ్యసభలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పైన హెూం మంత్రి అమిత్ షా చేసిన అవమాన కరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండి స్తున్నాను. అహంకార పూరితమైన, తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నిం చారు. దళిత హక్కుల కోసం పనిచేస్తున్న వందలాది సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దళిత హక్కులు, సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్న కోఆర్డినేషన్ కమిటీ, ఈ అవమాన కరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని,



క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కులాలు, ఓసి లో ఉన్న పేదలందరినీ అవమానించినట్టే అని అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదు, సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వర్గాలకు జరిగిన అవమానం. భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ హిందూత్వ శక్తులచే నిరంతరం దాడికి గురవు తున్న భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన నిశ్చయాత్మక చర్యల నిబంధనల పరిరక్షణ కోసం పోరాడటానికి లక్షలాది మందిని ప్రేరేపించారు. భారత ప్రజలపై మనువాది భావజాలాన్ని రుద్దేందుకు ఈ శక్తులు అవిశ్రాంతంగా పనిచేస్తున్నాయి. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ బావ జలాన్ని, బిజెపి భావాలను ప్రజల పైన రుద్దాలని, భారత రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం, కుట్రతోటి ఇలాంటి జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం యాదయ్య, ఎల్బీనగర్ కెవిపిఎస్ సర్కిల్ కార్యదర్శి దుర్గారావు, ఐద్వా (అఖిల భారత మహిళా సంఘం) ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి భారతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## పైపులైన్ మార్పు, యూజీడీ పునరుద్ధరణ పనులపై చర్యలకు వినతి



**అల్వాల్, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ హెచ్ఎండబ్ల్యూడబ్ల్యూ జనరల్ మేనేజర్ సునీల్‌తో సమావేశమయ్యారు. పశ్చిమ వెంకటాపురం శివాలయం వద్ద నీటి పైపులైన్ మార్పు పనులు ఖానజిగూడ ప్రశాంతి ఎన్‌క్లేవ్ వద్ద శిథిలమైన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పునరుద్ధరణ పనులను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

## పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ గౌడ్

**చేవెళ్ల, డిసెంబర్ 20 (జనంసాక్షి)** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ బాధ్యతలు చేపట్టి 100 రోజులు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం టిపిసిసి సంయుక్త కార్యదర్శి బి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, అర్హులందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ను మరింత పటిష్టం చేయాలని సూచించారు. వారి వెంట మండల ఉపాధ్యక్షులు పాండు, పల్గుట్ట మాజీ సర్పంచ్ నర్సింలు తదితరులు ఉన్నారు.

## పంట నమోదును పరిశీలించిన వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్



**కొడంగల్, డిసెంబర్20 (జనంసాక్షి) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం పరిధిలోని టేకులకోడ్ పక్కల గండ్లె పల్లి శివారు భూములో రైతులు సాగు చేస్తున్న కంది పంట నమోదును కొడంగల్ వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ ఏఈఓ దేవేందర్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ మాట్లుడుతూ రైతులకు పలు సూచనలు చేస్తూ పొలంలో సాగు చేస్తున్న కంది పంటను వ్యవసాయ విస్తరణ అధికారుల దగ్గర పంట వివరాలు ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని అన్నారు.అలాగే రైతులు వరి పంటను కోసిన తర్వాత వారి కోయాలను కలిస్తే రైతులకు మేలు చేసే పురుగులు చనిపోతాయని భూమిలో సారం ,సత్వ తగ్గుతుంది అన్నారు. భూమిని సాగు చేసేటప్పుడు వరి కోయలు ఉన్న భూమిని కలియ దున్నితే కట్ట,అరకట్ట చేస్తే మురిగి సత్వ వచ్చి అధిక దిగుబడులు వచ్చే అవకాశం ఉందని రైతులకు తెలియజేశారు.

# అంచలంచెలుగా ఎదిగిన అధికారి శంకర్ రాథోడ్

- విధి నిర్వహణలో ముక్కు సూటి తనం
- ఉపాధ్యాయులను గాడిలో పెట్టిన నైజం
- భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి
- బదిలీపై వెళ్లిన ఎంఈఓ శంకర్ రాథోడ్ ఆత్మీయ సమ్మేళనంలో
- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ



**కేశంపేట్, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** ఓ గిరిజన మారుమూల ప్రాంతంలో జన్మించి ఈ రోజు అందరూ హర్షంచే విధంగా ఎంఈఓ శంకర్ రాథోడ్ ఎదగడం ఆషామాషీ వ్యవహారం కాదని టియూడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ అన్నారు. గత 19 సంవత్సరాలుగా ఫరూక్ నగర్ మండల విద్యాధికారిగా బాధ్యతలు నిర్వర్తించి రాజేంద్రనగర్ ప్రాంతానికి బదిలీపై వెళ్లిన విద్యాధికారి శంకర్ రాథోడ్ ఆత్మీయ సన్మానోత్సవ కార్యక్రమాన్ని షాద్ నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ... విధి నిర్వహణలో ముక్కుసూటి తనంతో ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా చర్యలు చేపట్టిన అధికారి శంకర్ రాథోడ్ అని అన్నారు. ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలను పాటిస్తూ మండలంలో విద్యాశాఖ అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. శంకర్ రాథోడ్ భవిష్యత్తులో మరింత స్థాయికి ఎదగాలని సత్యనారాయణ ఆకాంక్షించారు.

## అమ్మ వారి అశీషులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- జడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి



**తాండూరు డిసెంబర్ 20(జనంసాక్షి):** అమ్మ వారి అశీషులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని జడ్పీటీసీ ప్రమోదిని రెడ్డి అన్నారు. తాండూరు పట్టణంలోని గంజ్‌లో శుక్రవారం జరిగిన రేణుకా ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో తాండూరు నియోజకవర్గ మహిళా కన్వీనర్ శకుంతలాతో కలిసి జడ్పీటిసి ప్రమోదిని రెడ్డి పాల్గొన్నారు. అమ్మవారి ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చరణాలతో అశీర్వదించి తిర్థప్రసాదాలుఅదజేస్తూ తలపెట్టిన కార్యక్రమంలో విజయ అవకాశాలు లబించాలని దీవించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి ప్రమోదిని రెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి అశీషులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అమ్మ వారిని దర్శించుకున్న ఆమెకు ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## యువ వికాసం కాదు యువ విద్రోహం

- పాండు మరికల్ మాజీ సర్పంచ్
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు

**చౌడాపూర్. మండలం డిసెంబర్20(జనంసాక్షి):** యువ వికాసం పేరుతో విద్యార్థులకు మోసం చేసిన కాంగ్రెస్. ప్రభుత్వం ఎలక్షన్ ముందు ఇచ్చిన యువ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ చేస్తాము అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య లను తప్పుబడుతూ మాట్లాడుతూ పాండు మరి కల్ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు. ఎన్నికల సమయంలో 5 లక్షల విద్య భరోసా కార్డు ప్రకటించినప్పటికీ, ఆ స్కీమ్ అమలులో లేదని విమర్శించారు. ప్రభుత్వం ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ స్థాపిస్తామన్న హామీ నెరవేం లేదని అభిప్రాయపడ్డారు. విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిత్వం ముఖ్య మంత్రి వద్దే ఉండి కూడా ఈ సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం యువతను నిర్లక్ష్యం చేస్తూ, నిరుద్యోగ సమస్యను విస్మరిస్తున్నాయని ఆరోపించారు. విద్యార్థుల స్కాలర్షిప్ బకాయిలను పాండు మాజీ సర్పంచ్ మరికల్ బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అమిత్‌షా వెంటనే రాజీనామా చేయాలి

- దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**చేవెళ్ల,డిసెంబర్ 20 (జనంసాక్షి):** ప్రపంచ మేధావి అంబేద్కర్ ను కించపరిచిన దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని అఖిలపక్షం నాయకులు డిమాండ్ చేశారు. చేవెళ్లలో ప్రజాసంఘాల నిరసన, రాస్తారోకో చేవెళ్ల మండల కేంద్రంలో అంబేద్కర్ పట్ల అమిత్ షా అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సమతా సైనిక్ దళ్, కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘాలు, విద్యార్థి సంఘాలు శుక్రవారం పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రపంచ మేధావి అంబేద్కర్ ను కించపరిచిన అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అమిత్ షా పై చర్యలు తీసుకొని ఆయనను మంత్రి పదవి నుండి తొలగించాలన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అఖిలపక్షం నాయకులు సున్నపు వసంతం, బ్యాగరి రాములు, పడాల రాములు, టేకులపల్లి శ్రీనివాస్, మద్దెల శ్రీనివాస్, పెద్దోళ్ల ప్రభాకర్, రామస్వామి, అల్లి దేవేందర్, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేష్, జిల్లా అధ్యక్షుడు మాచన్ పల్లి రామస్వామి, ఆలిండియా అంబే ద్కర్ జిల్లా అధ్యక్షుడు బేగరి ప్రభాకర్, మహేష్, చేవెళ్ల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్, ఎస్ఎఫ్ఎస్ఐ నాయకులు అరుణ్ కుమార్, కీలపక్షం నాయకులు వడ్ల సత్యనారాయణ, చాకలి కృష్ణ, రాంప్రసాద్, జనార్ధన్, వెంకటేష్, నరేందర్, శ్రీనివాస్, సత్యనారాయణ, జహంగీర్, విజయ్, సురేష్ వెంకటేష్ తదితరులు ఉన్నారు.



# వాల్య నాయక్ తండాలో ఘనంగా కాలిక మాత పూజ

- అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని పూజారి గోన బాబూజీ

**చౌడపూర్. మండలం డిసెంబర్20(జనంసాక్షి):** చౌడాపూర్ మండల పరిధిలో వాల్య నాయక్ తండా గ్రామ పరిధిలో ఘనంగా కాళికా మాత పూజలు కాళికామాత అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పూజారి మాట్లాడుతూ కాళికాదేవి విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు తీర్థప్రసాదాలు తీసుకొని వెళ్లాలని తెలిపారు. తండాలో శుక్రవారం ఘనంగా కాలిక దేవి విగ్రహ ప్రతిష్టపన పూజలు నిర్వహించారు అమ్మవారి పూజారులు ప్రతినిధులు అధికారులు, గాంగ్య నాయక్ ప్రజలు, యువకులు. వివిధ సంఘాల సభ్యులు. భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ఆనంద్ నగర్ కాలనీ కమాన్‌కు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్




**హయత్ నగర్,(జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్‌లోని ఆనంద్ నగర్ కాలనీ కామన్ శంకుస్థాపన కార్యక్రమానికి స్థానిక హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి పనులకు ఎల్లవేళలా నా యొక్క సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే నాకు సమాచారం అందించాలని వారు కాలనీవాసులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు జహంగీర్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు చంద్ పాషా, హఫీజ్, సలీం బేగ్, అలీ, నసీర్, ఉమర్, శుజత్, భారీ,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి

- అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు రఘుపతి రాజ్



**బొంరాస్ పేట, డిసెంబర్ 20 (జనంసాక్షి):** ఇటీవల పార్లమెంట్ సమావేశంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా భారతదేశ సమాజానికి క్షమాపణ చెప్పాలని రేగడి మైలారం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రఘుపతి రాజ్ అన్నారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ యూవజన సంఘం అధ్యక్షుడు ఎం. రఘుపతి రాజు, కార్యవర్గ సభ్యులు కె. మొగులప్ప , అరుణ్ ,సభ్యులు ఏసురత్నం , సి. శ్రీనివాస్ , విజయ్ కుమార్ , ఎం మహేష్ , కె వెంకటప్ప , సాయిలు, నరేష్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.


# బిరప్ప ఆలయ నిర్మాణానికి 25వేల విరాళం

- బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు



**తాండూరు, డిసెంబర్ 20(జనంసాక్షి):** పట్టణం సమీపంలోని కంజాపూర్ గేట్ సమీపంలో కురూవసంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న బిరప్ప ఆలయానిర్మాణానికి బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సింలు రూ. 25 వేల విరాళం అందచేశారు. శుక్రవారం బీరప్ప స్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా సంఘం సభ్యులు విరాళం కోరారు. దీంతో వెంటనే బిఆర్ ఎస్ నాయకులు దీప నర్సింహులు ఆలయ నిర్మాణానికి 25వేల రూపాయలు అందజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు బీరప్ప స్వామి ఆశీస్సులు దీవెనలు వారిపై ఉండాలని వారు చేస్తున్న వ్యాపారంలో విజయాలు జరగాలని అనునిత్యం ఆయురారోగ్యాలతో ఉండాలని వారికి అష్టైశ్వర్యాలు కలగాలని ఆ భగవంతుడు బీరప్ప స్వామిని మనసారా కోరినట్లు సంఘం సభ్యులు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పూజారి పాండు ,సభ్యులు తదితరులు ఉన్నారు.

## తుమ్మలతో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ భేటీ



**తాండూరు, డిసెంబర్ 20(జనంసాక్షి):** తాండూర్ నియోజక వర్గ కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కుమారుడు తుమ్మల యుగంధర్‌తో మర్యాద పూర్వకంగా కలిసిశారు. అనంతరం రాష్ట్ర రాజకీయ అంశాలు మరియు పలు అభివృద్ధి అంశాలపై దీర్ఘ కాలిక చర్చలు జరిపారు. రాబోయే స్థానిక సంవస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ డంక మోగించాలని చర్చించామని వేల్లడించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



తాండూరు (జనంసాక్షి) నూతన వధూవరులని తాండూర్ కాంగ్రె స్ సీనియర్ నాయకులు ఆర్బిఓ ఎల్ సీఈవో బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఆశీర్వదించారు. శుక్రవారం తాండూర్ పట్టణం సౌకార్ పేట్ వార్డుకి చెందిన కుంచం సంపత్ కూతురి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. ఈ వివాహ వేడుకల్లో కుంచం మురళి, కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# అమిత్‌షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలి

- సీఐటీయు ప్రజాసంఘాలు డిమాండ్



తాండూరు డిసెంబర్ 20(జనంసాక్షి): సీఐటీయు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పైన, భారత రాజ్యాంగంపై అభ్యంతర కర వ్యాఖ్యలు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే తన మంత్రి పదవి రాజీనామా చేయాలనీ ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై బిజెపి వైఖరి చట్టసభల సాక్షిగా మరొకసారి బహిర్గతమైనదని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుని నిరంతరం స్మరించడం ఫ్యాషన్ ఎలా అవుతుందని ప్రశ్నించారు.తమ జాతుల హక్కుల కోసం నిరంతరం పోరాడి తన జీవితాన్ని త్యాగం చేసిన అంబేద్కర్ పేరున స్మరిస్తే పాలకులకు ఎందుకు అంత ఇబ్బంది అవుతుందో అర్థం కావడం లేదన్నారు.దేశంలో అణగారిన కులాలకు తమ హక్కులకు రాజ్యాంగ బద్ధత కల్పించి వివక్ష అంటరాని తనానికి వ్యతిరేకంగా విద్యా ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాల్లో సమాన అవకాశాల కోసం పోరాడిన అంబేద్కర్ అతని రచించిన రాజ్యాంగాన్ని నిరంతరం మార్చే కుట్ర జరుగుతుందన్నారు రాజ్యాంగాన్ని రద్దు చేసి ఆ స్థానంలో మను ధర్మాన్ని తీసుకురావడం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న బిజెపి అందులో భాగంగానే రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలను పార్లమెంటు లోపల బయట పలుకుతు న్నారు చట్టబద్ధమైన రాజ్యాంగ బద్ధమైన పదవులలో ఉండి అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేస్తున్న కేంద్రమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు కులమత ప్రాంతాలకు అతీతంగా ప్రజలకు ఆదర్శంగా ఉండాల్సింది పోయి ఇటువంటి మతోన్మాద విధానాలను ప్రోత్సహించడం సరైంది కాదన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం పార్టీలకు అతీతంగా మరో ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కావున హోం మంత్రి అమిత్‌షా తక్షణమే తన వ్యాఖ్యలను వెనకకు తీసుకొని జాతికి క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోదళిత ప్రజాసంఘాలు నాయకులు వై రాములు బలరాం నర్సిములు రవి కుమార్ కిష్టప్ప మనోహర్ బాను ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు

# పేదలకు వైద్య సేవలు అందించడమే మా ఆశయం

- ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం
- రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్-పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా
- కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్



కడ్తాల్ డిసెంబర్ 20(జనంసాక్షి):మారుమూల గ్రామంలోని నిరుపేదలకు వైద్య సేవలు అందించడమే ఉప్పల చారిటేబుల్ ట్రస్టు లక్ష్యమని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు.శుక్రవారం కడ్తాల మండలం ఎక్వాయిపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ ఉప్పల వెంకటేష్ తనయుడు అనిల్ -భావన,డీసీసీబీ జిల్లా డైరెక్టర్ పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్,కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరత్ నాయక్ సీనియర్ నాయకులు జోగు వీరన్న,తో కలిసి ప్రారంభించారు. గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ సహకారంతో జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్,గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 334 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిబిరం సువర్ణావకాశం అని,అలాగే ప్రైవేట్ దవాఖానలో వేలకు వేల రూపాయలు చెల్లించాలి కానీ ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప విషయం అని కొనియాడారు.అదేవిధంగా గ్రామస్తులు ఉప్పల వెంకటేష్,దశరథ్ నాయక్,కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోముత్యాలు,సత్తయ్య,బిక్షపతి,చంద్రయ్య,సాయిలు,వెంకటరెడ్డి,జంగయ్య,నర్సింహ,వెంకటయ్య,సత్యనరి,శేకర్,జగదీష్,శేకర్,శిక్షప్జయ్యఅంజయ్య,వంశీ,శంకర్,శ్రీశైలం,సత్యనారి,గ్రామపెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవన్ జి అవేర్ రూరల్ ఆసుపత్రి ప్రారంభం

- అందరికీ అందుబాటులో అత్యున్నతమైన వైద్యం
- అవేర్ సంస్థ ఏఓ వేణుగోపాల్ రావు



తలకొండపల్లి డిసెంబర్20(జనంసాక్షి):గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలకు అత్యున్నతమైన వైద్యం అందరికీ అందుబాటులో అతి తక్కువ ఖర్చుతో అన్ని రకాల సర్జరీలతో పాటు మెడికల్ వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో మాధవన్ జి అవేర్ సంస్థ పనిచేస్తుందని సంస్థ ఏఓ వేణుగోపాల్ రావు,డైరెక్టర్ రాజా వర్ధన్ రెడ్డి,జగదీశ్ రెడ్డి,లు అన్నారు.శుక్రవారం తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో నిర్మించిన అధునాతన హంగులతో ఏర్పాటుచేసిన మాధవన్ జి అవేర్ 50 పడకల ఆస్పత్రిని సంస్థ ప్రతినిధులు,స్థానిక నాయకులతో కలిసి ఏఓ వేణుగోపాల్ రావు,డైరెక్టర్ రాజవర్ధన్ రెడ్డి,లు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. అన్ని రోగాలకు అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని అందిస్తామని చెప్పారు.అన్ని రోగాలకు కావలసిన వైద్య పరీక్షలు నిర్వహించి సర్జరీలు చేయబడునని అన్నారు.ఇట్టి సదవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్,మాజీ సర్పంచ్ కాడ మోని శ్రీశైలం,అవేర్ సంస్థ ప్రతినిధులు,డాక్టర్లు జగదీష్,తరుణ్,అరుణ్,లీగల్ అడ్వైజర్ నాగేశ్వర్ రావు,సూపర్వైజర్ వెంకన్న,గ్రామ ప్రజలు,నాయకులు,పాల్గొన్నారు.

# విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేసిన తహసిల్దార్ విజయ్ కుమార్



కొడంగల్, డిసెంబర్20(జనంసాక్షి):కొడంగల్ పట్టణ కేంద్రంలో ఎస్టి బాలురు వసతి గృహంలో విద్యార్థులకు కొడంగల్ తహసీల్దార్ బి.విజయ్ కుమార్,ఎస్ఐ సత్య నారాయణ, హాస్టల్ వార్డెన్ రాజన్న దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తహసిల్దార్ విజయకుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు అందజేయడం జరిగింది అన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఆరుగురికి జరిమానాలు
- పట్టణ సీఐ జి.సంతోష్ కుమార్



తాండూరు, డిసెంబర్ 20(జనంసాక్షి): మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని పట్టణ సిఐ జి. సంతోష్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవా రం పట్టణంలో పట్టణ సిఐ.జి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సంతోష్ కుమార్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో ఆరుగురుని ఐ.ఏ.ఎస్‌ఉమ హారతి, అసిస్టెంట్ కలెక్టర్ మరియు సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ తాండూర్ ముందు హాజరు పరచారు. ఐదుగురికి ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున జరిమానా మరియు మరొక వ్యక్తి తాండూర్ మండలం చెంగోల్ గ్రామా నికి చెందిన మనోహర్ తండ్రి అంతప్ప వెయ్యి రూపాయల జరిమానా మరియు ఒకరోజు జైలు శిక్ష విధించారని తెలిపారు.

# భాజాపా పార్టీ గ్రామ నూతన కమిటీ నియామకం

- పార్టీ బలోపేతానికి కార్యకర్తలందరూ సమిష్టిగా కృషి చేయాలి
- మండల భాజాపా అధ్యక్షులు తిరుమణి రవిగౌడ్



తలకొండపల్లి డిసెంబర్20(జనంసాక్షి): బిజెపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో బీజేపీ నూతన కమిటీని మండల భాజాపా అధ్యక్షులు తిరుమణి రవిగౌడ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.చీపునుంతల 23 బూత్ కమిటీ అధ్యక్షులుగా వస్పుల రమేష్,గౌరవ అధ్యక్షులుగా పసునూరి బాలస్వామి,ప్రధాన కార్యదర్శిగా మొగిళ్ల దశరథం,ఎన్నికయ్యారు.వీరికి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు రవి గౌడ్ మాట్లాడుతూ బిజెపి చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని నాయకులకు సూచించారు.మోడీ హయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల దళిత మోర్చ అధ్యక్షులు మిద్ద మల్లేష్,బిజెపి సీనియర్ నాయకులు నీలకంఠ మహేష్,గుమ్మడి పరమేష్,తుమ్మల శ్రీను,గడ్డమీది శ్రీకాంత్,మార్ప ప్రభాకర్,గడ్డమీది రమేష్,గడ్డమీద భాస్కర్,చలిచీమల బిక్షపతి, బండోజు మమత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ

చేవెళ్ల,డిసెంబర్ 20 (జనంసాక్షి): ప్రజా వాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోవాలని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం రాజస్వ మండలి అధి కారి కార్యాలయం చేవెళ్ల డివిజన్ నందు నిర్వహించాలని ఆదేశించారని తెలిపారు. ప్రజల యొక్క వినతులు, ఫిర్యాదులు, అర్జీలు దరఖాస్తుల స్వీకరించి పరిష్కరించేందుకు ప్రజావాణి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని సూచించారు.

# ప్రేయర్ ఫెలోషిప్ క్రిస్మస్ కార్నివల్ ఘనంగా నిర్వహణ




అల్వాల్ డిసెంబర్ 20(జనంసాక్షి): అల్వాల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో వెస్ట్ వెంకటాపురం చివరి బస్టాప్ వద్ద నిర్వహించిన క్రిస్మస్ కార్నివల్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ హాజరై క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ నవీన్ చిట్టయ్య, దేవిడ్ సుధాకర్, ఐజాక్ రాజ్, సొలొమోన్, మృత్యుంజయ, సోమశేఖర్, సంతోష్, విజయ్, రాంబాబు, దేవిడ్ ఫ్రాంక్లిన్ .ఈ కార్యక్రమంలో లియొనార్డ్, దినకరన్, ఆనంద్ కుమార్, నహూమ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌పై కాంగ్రెస్ కక్షపూరిత చర్యలు కేటీఆర్‌ను జైలులో పెట్టాలనే కుట్ర

- ఎన్ని అక్రమ కేసులు పెట్టినా కేటీఆర్ భయపడడు
- చౌడపూర్: బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జుబేర్



**చౌడపూర్. మండలం డిసెంబర్ 20( జనంసాక్షి):**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యక్తిగత ఇమేజ్ను దెబ్బతీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం దాడికి దిగుతుందని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జుబేర్.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచిబిఆర్ఎస్‌పై కుట్ర కక్ష పూరిత చేపడుతుందన్నారు ఆయన మాట్లాడుతూ ఒక ప్రకటన ద్వారా తెలిపారు గడిచిన కాంగ్రెస్ ఏడాది పాలనలో అన్ని ఘటన లోను కేటీఆర్ ను ఇరికించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు ఎలాగైనా కేటీఆర్ ను జైలులో పెట్టాలని రేవంత్ రెడ్డి సర్కార్ ప్రయత్నిస్తుందని ఎన్ని అక్రమ కేసులు బనాయించిన ఏ లాంటి విచారణకైనా కేటీఆర్ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.

## వక్ఫ్ భూములను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి

- మైనార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం.గౌసన్



**కొడంగల్ ,డిసెంబర్ 20(జనంసాక్షి):**కొడంగల్ తో పాటు నియోజకవర్గంలో ఉన్న వందలాది ఎకరాల వక్ఫ్‌బోర్డు భూములను కొందరూ దర్జాగా క్రయ విక్రయాలు జరుపుతున్నారని మైనార్టీ నాయకులు కొడంగల్ మాజీ ఉప సర్పంచ్ ఎస్ఎం. గౌసన్ అన్నారు.ఈ సందర్బంగా ఆయన శుక్రవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ పలు చోట్ల అనుమతుల్లేకుండానే పలువురు అక్రమ నిర్మాణాలు చేపట్టడంతో పాటు కబ్జాకు గురవుతున్నాయని గుర్తు చేశారు.వక్ఫ్ బోర్డు భూముల క్రయ విక్రయాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు అన్నారు.ఇలాగే ఉదాసీనంగా వ్యవహరిస్తే వక్ఫ్ భూములు పూర్తిగా అనాక్రాంతమవుతాయి.వక్ఫ్ భూముల అన్యాక్రాంతం,క్రయ విక్రాయాలపై గత కొన్ని నెలల క్రితం అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. వక్ఫ్ భూములను కాపాడేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించకుంటే జిల్లా అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

### అయ్యప్ప పూజలో మోత్కూరు

## గ్రామ దేవాలయ కమిటీ ఛైర్మెన్



**దోమ, డిసెంబర్ 19(జనంసాక్షి):**దోమ మండల పరిధిలోని, మోత్కూర్ గ్రామంలో ఈడిగి అమృతమ్మ, ఈడిగి నరహరి గౌడ్ గృహంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడి పూజా కార్యక్రమానికి అనిత, శ్రావణ్ గౌడ్ ల ఆహ్వానం మేరకు హాజరై తీర్థ ప్రసాదాలను స్వీకరించిన గ్రామ దేవదాయ కమిటీ చైర్మన్ శ్రీమతి శ్రీ రాజేశ్వరమ్మ.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు,కుటుంబ సభ్యులు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలి

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్



**పెద్దేముల్,(జనంసాక్షి):**రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ పేర్కొన్నారు.శుక్రవారం పెద్దేముల్ మండల పరిధిలోని మారేపల్లి సుమిత్ర కాటన్ మిల్లును బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు హరీష్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సందీప్ కుమార్ తో కలిసి సందర్శించారు. సీసీఐ కేంద్రాలలో రైతులకు సౌకర్యాలు కల్పించాలని, రైతులకు జరుగుతున్న ఇబ్బందులను మిల్ యజమానులతో చర్చించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ కుమార్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. సీసీఐ కేంద్రాలలో దళారులకు ప్రాధాన్యత ఇవ్వకుండా కష్టపడ్డ రైతుకు ప్రాధాన్యత ఇచ్చి పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. రైతులకు అన్యాయం చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి యాదయ్య గౌడ్, రామచందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త మున్సిపాలిటీకి చిలుకూరు బాలాజీ పేరు పెట్టాలి



**మొయినాబాద్,డిసెంబర్ 20(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర తిరువతిగా పేరొందిన చిలుకూరు బాలాజీ పేరును కొత్త మున్సిపాలిటీకి పెట్టాలని చిలుకూరు మాజీ ఉపసర్పంచ్లు సుధాకర్రెడ్డి, ఆంద్రూలు, నాయకులు జె.సత్యనారాయణముదిరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హిమాయత్నగర్ చౌరస్తాలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకున్న మున్సిపాలిటీలను అభినందిస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగా మొయినాబాద్ మున్సిపాలిటీ పేరు కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన చిలుకూరు బాలాజీ పేరును పెట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. మొయినాబాద్ మండలంలోనే అత్యధిక రెవెన్యూతో పాటు జనాభా, ఓటర్లు మండలంలోనే అధికంగా ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయంలో మొయినాబాద్ కాకుండా చిలుకూరు బాలాజీ పేరును పెడితే బాగుంటుందని అన్నారు. ఇట్టి దృశ్య చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య చొరవతో చిలుకూరు బాలాజీ పేరును పెట్టేలా చూడాలని వారు కోరారు. ఈ సమావేశంలో శ్రీనివాస ముదిరాజ్, జె.సత్యనారాయణ, మక్బుల్, దశరథ్, రాజేందర్ గౌడ్, మల్లేష్ పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత

- ముడిమ్యాల పీఏసీఎస్ ఛైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి



**చేవెళ్ల,డిసెంబర్ 20 (జనంసాక్షి):** ఆధ్యాత్మిక చింతనతోనే మనసుకు ప్రశాంతత లభిస్తుందని ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గురు స్వామి ఉమా శంకర్ రెడ్డితో అయ్యప్ప మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ మహా పడి పూజ సందర్భంగా గురుస్వాములు స్వామివారికి గణపతి పూజతో ప్రారంభించి అభిషేకాలు నిర్వహించారు. అయ్యప్ప స్వామి మహా పడిపూజ కన్నుల పండుగగా జరిగింది. స్వాములు అయ్యప్ప స్వామిని భక్తి గీతాలతో కొలిచారు. అనంతరం పేట తుల్లి అట పాటలతో స్వాములు తన్మయంతో ఊగిపోయారు. అయ్యప్ప స్వాములు చేసిన నృత్యాలు, పాట భజనలను తిలకించారు. జంగి రెడ్డి భజన మండలి ఆధ్వర్యంలో భక్తి పాటలు ఆలపించారు. మహా పడి పూజ అనంతరం చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి అయ్యప్ప స్వామి మహాపడిని కాల్చారు. అయ్యప్ప మాలదారులు అయ్యప్ప స్వామి మహా పడిపూజలో స్వాములు అధిక సంఖ్యలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి కృపను పొందారు. దీంతో ముడిమ్యాల పరిసర ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరనతో మారుమ్రోగింది. అనంతరం పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు దైవచింతలను అలవర్చుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జి పామేనా భీమ్ భరత్, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజఅగి రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవర సమతా వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు పడాల వెంకటస్వామి, బల్వంత్ రెడ్డి, టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్ రెడ్డి, గోనె జంగా రెడ్డి, మాజీ సర్పంచ్లు మధుసూదన్ గుప్తా, పడాల ప్రభాకర్, శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, వినోద్ గౌడ్, ముడిమ్యాల గ్రామ పెద్దలు, ప్రజలు మండంలోని వివిధ గ్రామాల స్వాములు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండల కేంద్రంలో సిపిఐ జెండా ఆవిష్కరణ



**మొయినాబాద్, డిసెంబర్ 20(జనంసాక్షి):**భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా మండల కార్యదర్శి కె శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలో సిపిఐ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి హాజరై మాట్లాడుతూ గ్రామ గ్రామాన వాడవాడలా భారత కమ్యూనిస్టు యొక్క ఘనతను చాటాలని పార్టీ కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామ గ్రామాన ప్రజా సంఘాల కమిటీలను వేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జెండాలను ఎగురవేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ బికెఎంయు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య చేవెళ్ల మండల పార్టీ అధ్యక్షుడు ఏం సత్తిరెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల బిఓసి జిల్లా ఉపాధ్యక్షుడు బోనాల ప్రభాకర్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి జహంగీర్ యాదగిరి నర్సింలు వడ్ల రాములు యశోద రాజు లక్ష్మణ్ బాలరాజు గౌడ్ వెంకటేష్ తూర్పు నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

### సమస్యల పరిష్కారం కోసం రెడ్డి హెచ్ఎండబ్ల్యూ

## ఎస్ఎస్బియండి అశోక్ రెడ్డితో ఎమ్మెల్యే చర్చ



**అల్వాల్ డిసెంబర్ 20(జనంసాక్షి):** మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హెచ్. ఎం.డబ్ల్యూ. ఎస్.ఎస్. బి. యం.డి. అశోక్ రెడ్డిని తమ కార్యాలయంలో కలుసుకుని, నియోజకవర్గంలోని ప్రతిష్టాత్మకమైన సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా, మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని గ్రీన్ ల్యాండ్స్ ఎన్క్లేవ్, గంగా అవెన్యూ, శ్రీనివాసిక శాన్వి విల్లాస్, కాశీ పురం, ఎం.హెచ్.ఆర్. కాలనీ, ఎం.ఈ.ఎస్ కాలనీ ప్రాంతాల్లో డ్రైన్ అవుట్లెట్ మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్యలను నెరేడ్మెట్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సముదాయానికి మంచినీటి కనెక్షన్లలో జరుగుతున్న జాప్యాన్ని ప్రస్తావించారు. అంతేకాకుండా, గౌతమ్ నగర్, మల్కాజిగిరి మరియు ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ల ప్రజలకు సమగ్రంగా మంచినీటిని అందించేందుకు మహింద్రహిల్స్ లో 5 మెగాలీటర్ల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించాలని, అలాగే నియోజకవర్గంలోని 9 డివిజన్లలో అత్యవసరంగా నిర్వహించాల్సిన పనులకు 250 కోట్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై ముఖ్యమంత్రితో సహా సంబంధిత మంత్రులు సానుకూలంగా స్పందించి, త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని, రానున్న ఎండాకాలంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి తెలిపారు.

## ప్లాటినం లవ్ బ్యాండ్స్‌తో ఈ సీజన్ సెలబ్రేట్



**హైదరాబాద్, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** చలికాలంలో స్వచ్ఛమైన గాలి ప్రేమతో నిండిపోతుంది. ఈ కాలం ప్రత్యేక బంధాలను ఆనందంగా జరుపుకునే వేదికగా మారుతుంది. అది పెళ్లి కావచ్చు, వార్షికోత్సవం కావచ్చు, ఇంకా ఏదైనా కావచ్చు, ప్రేమ అనేది అందమైన రూపాలలో విరబూస్తూ ఉంటుంది. ఈ రోజుల్లో జంటలు తమ ప్రేమను సంప్రదాయాలకు తలొగ్గకుండా స్వతంత్రంగా ఆస్వాదిస్తు ఉన్నారు. సందేహాలు, భయాలు వీడి తమ ప్రేమను చాటుకుంటున్నారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ తమ భవిష్యత్తుకు పునాది వేసుకుంటున్నారు. ఈ విశేషమైన క్షణాలను విశిష్టంగా జరుపుకోవడానికి ఉన్న ఏకైక లోహం 'ప్లాటినం'. ఇది బంధం ఎంత విలువైనదో గుర్తు చేసే అరుదైన లోహం. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్క క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ విలువైన లోహం ప్రపంచవ్యాప్తంగా ఎంపిక చేయబడిన కొన్ని ప్రదేశాలలో మాత్రమే లభిస్తుంది. ఇది బంగారంతో పోలిస్తే 30 రెట్లు అరుదైనది. దీని బలం ఏమిటంటే.. మార్పు చెందకుండా ప్రకృతి సిద్ధమైన తెల్ల రంగును కోల్పోకుండా ఉంటుంది. ఇది విశిష్టమైన ప్రేమకు ప్రతీక నిలుస్తుంది. శాశ్వతంగా ఉంటుంది. ప్లాటినం ఎప్పటికీ మసకబారదు. అదే విధంగా ప్రేమ కూడా ఎప్పటికీ మారదు. 95 శాతం స్వచ్ఛమైన, అత్యంత అరుదైన ప్లాటినంతో తయారు చేసిన ప్లాటినం లవ్ బ్యాండ్స్ కేవలం ఆభరణాలు మాత్రమే కాదు, అవి ప్రేమకు ప్రాథమికమైన గుర్తింపుగా నిలుస్తాయి. ఈ బ్యాండ్స్ ఆధునిక విలువలను ప్రదర్శిస్తాయి. ఒకరికొకరు ప్రత్యేకంగా గౌరవించడం, పరస్పర విజయాలను ఆస్వాదించడం, బాధ్యతలను సమానంగా పంచుకోవడం ఉంటుంది. ఈ బ్యాండ్స్ ప్రత్యేకమైన రేఖలు, సొగసైన మోటిఫ్‌లతో అద్భుతంగా ఉంటాయి.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### కార్పొరేటర్ మొద్దులచ్చి రెడ్డి



**ఎల్బీనగర్,, డిసెంబర్ 20 (జనం సాక్షి ) :** అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ మొద్దులచి రెడ్డి అన్నారు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ నుంచి ఎస్ ఎఫ్ కాలనీలో వేస్తున్న రోడ్లను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ఎ ఈ రాజ్ కుమార్ తో కలిసి పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత పాటించాలని, లెవెల్స్ సరిచూసుకుంటూ కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని, వీలైనంత త్వరగా రోడ్డు పనులు పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆరె వెంకట్ రెడ్డి,నిట్టు కృష్ణ ప్రధాన కార్యదర్శి,చప్పిడి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి వెంకటేష్ గుప్తా,సుశీల్ కుమార్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్‌కు వినతి

### కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్





**ఎల్బీనగర్, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను వివరించినట్లు తెలిపారు. హనుమాన్ నగర్ భాగ్యనగర్ కాలనీ ఫేస్ 1 శ్రీరమణ కాలనీ ఫేస్ 1 లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరగా వెంటనే మంజూరు చేస్తున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. మరిన్ని సమస్యల పరిష్కారం కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 18వ మహా పడిపూజ



**హైదరాబాద్ (జనంసాక్షి) :** అంగరంగ వైభవంగా శంషాబాద్ అయ్యప్ప దేవాలయంలో శ్రీ మధు సుదన్ గురు స్వామి 18 వ మహా పడి పూజ శ్రీ మహేష్ గురు స్వామి, సన్నిధానం స్వాముల ఆధ్వర్యంలో జరిగింది. దీనికి స్థానిక ప్రజాప్రతినిధి అయ్యప్ప సేవాసమితి అధ్యక్షుడు కాంగ్రెస్ నాయకులు ఆర్ గణేష్ గుప్త గురు స్వామి శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ బి గోపాల్ యాదవ్, స్థానిక కౌన్సిలర్లు గురుస్వాములు హాజరయ్యారు. వేద మంత్రాల నడుమ శ్రీ మధు గురు స్వామి 18 వ మహా పడిపూజ శంషాబాద్ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగింది. మహా పడి పూజకు స్థానిక నాయకులు ఆర్ గణేష్ గుప్త, శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్, పి నాగేష్ యాదవ్, పలువురు నాయకులు, గురు స్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలోఈ మహా పడిపూజ నిర్వహించారు.

## కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి కుమార్తె నిశ్చితార్థ వేడుకలకు హాజరైన సీఎం



**కొండమల్లేపల్లి, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** శంషాబాద్ కెఎల్ సిసి కన్వేషన్ లో శుక్రవారం జరిగిన కొండమల్లేపల్లి మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కుమార్తె సంజనా రెడ్డి, రామ్ నితిన్ రెడ్డిల నిశ్చితార్థ వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారివెంట మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్, పలువురు ప్రముఖులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మధుయాష్కీ గౌడ్



**ఎల్బీనగర్ డిసెంబర్ 20(జనం సాక్షి ) :** సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో మంది పేదలకు మేలు చేకూరుస్తూ, వారికి వైద్యభారాన్ని తగ్గిస్తుందని టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ గారు పేర్కొన్నారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన ఎల్బీనగర్ నియోజకవర్గానికి చెందిన ఏడుగురు మధుయాష్కీ గారిని సంప్రదించగా.. స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సదరు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. మన్సురాబాద్ కు చెందిన దోసపాటి అంజమ్మ (రూ. 42,500/-), వనస్థలిపురానికి చెందిన పీవీవీ సత్యనారాయణ (60,000/-), బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ చెందిన పుష్పమ్మ (60,000/-) గడ్డం శ్రావణ్ (60,,000/-) లకు, హయత్ నగర్ కు చెందిన వెంకట సువర్ణ (60,000/-) హస్తినాపురం కు చెందిన స్వరూపారాణి ( 55,000/-) , అంబర్ పేటకు చెందిన (26,000/-) చెక్కులను: పంపిణీ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, బుద్ద సత్యనారాయణ, కుట్ల నరసింహ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, స్వర్ణ మాధవి, సామ మహేశ్వర్ రెడ్డి, ఉమేష్ గౌడ్ శ్రావణ్ రెడ్డి , దాము మహేందర్ యాదవ్, కోటగిరి శ్రీనివాస్, గుర్రం చంద్రశేఖర్, కొండోజు శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## సంత్ గాడ్గే బాబా ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

### టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త



**ఎల్బీనగర్, డిసెంబర్ 20 (జనం సాక్షి) :** స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా చరిత్రలో పరిశుభ్రతే దైవమని నిర్వహించిన తొలి సంఘసంస్కర్త ,చీపురుతో వీధుల్ని ,కీర్తనలతో మస్తిష్కాలని శుభ్రం చేసిన వాగ్గేయకారుడు, గుడికి బదులు బడిలో ఆధ్యాత్మికత వేదికినాడు ,అంబేద్కర్ దేవుడు అన్న దార్శనికుడు సామాజిక న్యాయం కోసం పరితపించిన సాంఘిక విప్లవకారుడు సమస్త ఛాందసాలనూ హేతువుతో ఖండించిన సాధువు అని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.ఆయన వర్ధంతి సందర్భంగా భగత్ సింగ్ యువజన సంఘం బీసీ కులాల ఐక్య వేదిక కర్మన్ ఘాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.ప్రకృతిని కాపాడుకోవాలని చెప్పిన పర్యావరణ వాది,తన యావద్ జీవితాన్ని సమాజానికి అర్పించిన సర్వసంగ పరిత్యాగి ముద్దుబిడ్డ సంత్ గాడ్గే బాబా వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు బ్రమ్మయ్య , రమేశ్ మరియు వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలని టిపిటిఎఫ్ వినతి

**హయత్ నగర్, డిసెంబర్ 20 (జనం సాక్షి) :** గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల సీఆర్టీలు తమ డిమాండ్ల కోసం నిరవధిక ధర్నాలు చేస్తున్నారు. వారి డిమాండ్ల సత్వర పరిష్కారానికై ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ ఈ రోజు డా బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం లో ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ సంయుక్త కార్యదర్శి ఎస్. లక్ష్మీబాయి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. టీ పీ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు వై. అశోక్ కుమార్, ఇంజమూరి రఘునందన్ లు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలకు ముస్తాబు






**వనపర్తి టౌన్ డిసెంబర్ 20 (జనంసాక్షి) :** విద్యా రంగంలో ఎంతో విశిష్టత కలిగిన ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆనాటి నుంచి నేటి వరకు వనపర్తి విద్యాపర్తి గా విరాజిల్లుతూ ఈనెల 22న మరో చరిత్ర సృష్టించి మరో మైలురాయి దాటుతుంది, ఈనెల 22న వనపర్తి ప్రభుత్వ రాణీ లక్ష్మీ దేవమ్మ డిగ్రీ కళాశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు నర్సింగయ్య పల్లి గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ వేడుకలు జరుపుకుంటున్నారు, వనపర్తి కేడీఆర్ నగర్ లో 1974 సంవత్సరంలో ఒక ప్రైవేటు కళాశాలగా ప్రైవేట్ యజమాన్యంతో కొనసాగిన డిగ్రీ కళాశాల అప్పటి విద్యార్థుల పోరాట ఫలితంగా ధర్నాలు రాస్తారోకో లతో రాణి లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా 1984లో రూపాంతరం చెందింది, ఆ రోజుల్లో ఏకైక డిగ్రీ కళాశాల గా వనపర్తి ప్రాంతంలో గుర్రాల శాలలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసి ఈ ప్రాంత విద్యార్థులకు విద్యారంగంలో విద్యా జ్యోతులు విద్యా కాంతులు వెదజల్లే విధంగా వనపర్తి సంస్థానాధీసులు రాజా రామేశ్వరరావు ఇచ్చిన స్థలంలో వనపర్తి పట్టణానికి చెందిన స్వర్గీయ టైపు కృష్ణయ్య ప్రైవేట్ సిబ్బందితో డిగ్రీ కళాశాలను ప్రారంభించారు, ఆనాడు ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థుల పోరాట ఫలితంగా అనేక ఉద్యమాల వల్ల 1984 సంవత్సరంలో ఆనాటి తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ఎమ్మెల్యే స్వర్గీయ డాక్టర్ బాలకృష్ణయ్య కృషి సహకారం వల్ల మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు తో ఒప్పించి మెప్పించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గా ప్రకటించడంలో ఆయన కృషి స్లాఘనీయం అభినందనీయం ప్రైవేట్ యాజమాన్యంతో కొనసాగుతున్న డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చడకు అప్పటి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య తో పాటు జయరాములు, టైపు కృష్ణయ్య, డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం ఎంతో కృషి చేశారు, ఆనాటి నుంచి నేటి వరకు వనపర్తి విద్యాపర్తిగా పేరుపొంది రాను రాను అప్పటి మాది శాసనసభ్యులు ప్రస్తుత ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి హయాంలో వనపర్తి నియోజకవర్గం లో వివిధ ప్రభుత్వ కళాశాలలతో పాటు అగ్రికల్చర్ అగ్రికల్చర్, మంజూరు చేయించారు, ఆ తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇంజనీరింగ్ ,కళాశాల మెడికల్ కళాశాల తో పాటు వ్యవసాయ కళాశాల వంటి కళాశాలల కోసం ఆయన కూడా ఎంతో కృషి చేశారు, అందుకే వనపర్తి అంటేనే విద్యాపర్తి గా పేరు పొందింది, ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2001 సంవత్సరం వరకు ప్రైవేటు కళాశాలగా ప్రైవేటు భవనంలో కొనసాగినప్పటికీ 2001 నుంచి వనపర్తి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో నర్సింగయ్య పల్లి గ్రామంలో అప్పటి మాజీమంత్రి జి ,చిన్నారెడ్డి పట్టుదలతో సొంత భవనం నిర్మించారు, ప్రస్తుతం ప్రభుత్వ రాణీ లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నర్సింగయ్య పల్లి గ్రామంలో కొనసాగుతుంది, ఒకనాటి గుర్రాల శాలలో ఉదయం బాలికలు, మధ్యాహ్నం సెక్షన్ లో బాలురు విద్యను అభ్యసిస్తూ ఇబ్బందులు గురవుతున్న సందర్భంగా నిర్మాణం చేపట్టి అప్పటినుంచి పురుషులకు ప్రత్యేకంగా నరసింగాయపల్లి గ్రామంలో సొంత భవనం నిర్మించి డిగ్రీ కళాశాలను అందుబాటులోకి తెచ్చారు, మహిళా డిగ్రీ కళాశాల ప్రస్తుతం కేటీఆర్ నగర్ లో అప్పటి ప్రైవేట్ గుర్రాల శాల కళాశాలలో కొనసాగుతుంది,

**స్వర్ణోత్సవాలకు తరలి రండి : పూర్వపు విద్యార్థి మల్యాల బాలస్వామి**



వనపర్తి ప్రభుత్వ రాణీ లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22న నిర్వహించే స్వర్ణోత్సవాలకు 1974 సంవత్సరం నుంచి 2024 సంవత్సరం వరకు విద్యను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమానికి విధిగా హాజరుకావాలని ఆనాటి పూర్వపు విద్యార్థి జర్నలిస్టు మల్యాల బాలస్వామి పిలుపునిచ్చారు, వనపర్తి పట్టణ సమీపంలోని నర్సింగ్ గాయపల్లి గ్రామంలో గల డిగ్రీ కళాశాలలో ఈ ఉత్సవాలు జరుగుతాయని కళాశాల ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఎన్నో ఏళ్ల తర్వాత మిత్రులను కలుసుకోబోతున్న ఈ తరుణం కోసం వేయికళ్లతో ఎదురు చూద్దామని ప్రతి ఒక్కరికి సమాచారం అందించి స్వర్ణోత్సవాలలో చేయి చేయి కలిపి తోడ్పాటు అందించి స్వర్ణోత్సవాలను విజయవంతం చేద్దామని అన్నారు,

# అంబేద్కర్ రాజ్యాంగం వల్లే అమిత్ షాకు కేంద్రమంత్రి



**చౌడపూర్, డిసెంబర్20( జనం సాక్షి) :** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పాలని పరిగి అశోక్ చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షులు, ప్రభు చౌడపూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు డిమాండ్ చేశారు. అమిత్ షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యల్ని ఉపసంహరించుకుని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ కు, ఆయన సిద్ధాంతాలకు బీజేపీ వ్యతిరేకమని వారు మండిపడ్డారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ను,ఆయన రచించిన రాజ్యాంగాన్ని గౌరవించకూడదని మనుస్మృతి, ఆర్ఎస్ఎస్ భావజాలం అమిత్ కు నేర్పుతోందన్నారు. దళితులను ఈసడించడమే పనిగా పెట్టుకున్న సంఘ్ పరివార్ దళితులకే కాదు, సామాజిక న్యాయం కోరుకునే వారందరికీ స్ఫూర్తి ప్రదాత డా. బిఆర్.అంబేద్కర్ ను అవమానించడం చాలా సులువైన వ్యవహారంగా మారిందన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజ్యసభలో "అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్" అనడం ఫ్యాషన్ అయిపోయింది. ఇన్నిసార్లు భగవంతుడి పేరు తలిస్తే ఏడు జన్మల దాకా స్వర్గ ప్రాప్తి కలిగేది" అని అన్నారన్నారు. అమిత్ షా అంబేద్కర్ మీద చేసిన వ్యాఖ్యలు బీజేపీ, ఆర్.ఎస్.ఎస్.కు త్రివర్ణ పతాకం మీద.అశోకచక్రం మీద విశ్వాసం లేదని నిరూపించాయన్నారు. సంఘ్ పరివార్ అంబేద్కర్ ప్రధాన పాత్ర పోషించి రూపొందించిన భారత రాజ్యాంగం మీద ఇసుమంత గౌరవం కూడా లేదని అనేకసార్లు రుజువైందన్నారు. ఆర్.ఎస్.ఎస్. కార్యాలయం మీద 50 ఏళ్లపాటు త్రివర్ణ పతాకం ఎగురవేయడానికి నిరాకరించిందని, గాంధీ హత్య తరవాత అప్పుడు కేంద్ర హోం మంత్రిగా ఉన్న సర్దార్ పటేల్ ఆర్.ఎస్.ఎస్. ను నిషేధించారని గుర్తుచేశారు. తర్వాత అనేక వాగ్దానాలు చేస్తేనే గాని ఆర్.ఎస్.ఎస్. మీద నిషేధం తొలగలేదన్నారు. భారత రాజ్యాంగానికి కట్టుబడి ఉంటామని ఆర్.ఎస్.ఎస్. హామీ ఇవ్వవలసి వచ్చిందన్నారు. ఆ ఆర్ ఎస్ ఎస్ నుంచి వచ్చిన అమిత్ షా నోటికొచ్చినట్టు అంబేద్కర్ అని అయిదుసార్లు అని ప్రతిపక్షాల మీద విరుచుకుపడ్డారని,అమిత్ షా ప్రతిపక్షాలను దుయ్యబట్టడానికే ఈ మాట ప్రస్తావించి ఉండవచ్చు. కానీ ఈ క్రమంలో అంబేద్కర్ నూ తీవ్రంగా అవమానించారన్నారు.

## కేటీఆర్‌ను నిందితునిగా చూపాలని కుట్ర

### బిఆర్ఎస్ యూత్ నాయకులు మహమ్మద్ సర్వర్ అలీ



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 20 (జనంసాక్షి) :** కేటీఆర్ ను నిందితునిగా చూపాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ యూత్ సంగారెడ్డి టౌన్ నాయకులు మహమ్మద్ సర్వర్ అలీ అన్నారు. శుక్రవారం అయన మాట్లాడుతూ.. ఫార్ములా ఈ రేసులో ఎలాంటి అవినీతి జరగలేదని కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కేటీఆర్ పైకేసు నమోదు చేశారన్నారు. ఫార్ములా ఈ రేసుపై అసెంబ్లీ లో చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు.

## విద్య అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోండి

### చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

**మిడ్జిల్ డిసెంబర్ 20 (జనం సాక్షి) :** చేయూత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం మిడ్జిల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతి విద్యార్థులకు జరిగే అవగాహన సదస్సును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని చేయూత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు తెలిపారు. విద్య అవగాహన సదస్సు కు వక్తలుగా, ముఖ్య అతిథులుగా మోటివేషన్ స్పీకర్ వేణు కళ్యాణ్, సినీ యాక్టర్, ప్రొడ్యూసర్, రచయిత ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ కుమార్, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, జిల్లా విద్య వైద్య శాఖల అధికారులు హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సుకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

## పిహెచ్‌సీలో తనిఖీ



**బోంరాస్ పేట,డిసెంబర్ 20 ( జనం సాక్షి) :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కేటాయించిన నిధుల ద్వారా మరమ్మత్తు పనులు ఎంతవరకు పూర్తి చేశారని ఆరా తీశారు. ప్రొజిడింగ్ ఆర్డర్ ప్రకారం మరమ్మత్తు పనులు పూర్తి చేశారా లేదా అని తనిఖీ చేశారు.హెల్త్ సెంటర్ లో వాటర్ లీకేజీ మరమ్మత్తులను వెంటనే పూర్తి చేసి సమస్య పరిష్కరించాలని డిఈ సుదర్శన్ రావు,ఏఈ రవికుమార్,సురేందర్ రెడ్డి లను ఆదేశించారు.వారి వెంట ఎంపీడీవో వెంకన్ గౌడ్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా యువజన నాయకుడు శంకర్ జన్మదిన వేడుకలు



**కూకట్‌పల్లి, డిసెంబర్20 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకుడు కలికోట శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ఆయన పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు కాలనీ వాసులు కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన బస్వతారక క్యాన్సర్ హాస్పిటల్ వద్ద పేదలకు భోజనం పంపిణి చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు .ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ యూత్ ప్రెసిడెంట్ సుల్తాన్, కలికోట మహేష్, బాలరాజు, జీబెన్, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.